వీరన్నపేటలో మట్టి దందా..

ఏనేగుట్ట వద్ద అక్రమ తవ్వకాలతో ఖాళీ అవుతున్న గుట్ట ప్రదేశం

చేర్యాల, మార్చి 24: రాజకీయ నాయకుల అండదండలతో మండలంలోని వీరన్నపేటలో మట్టి దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది. గ్రామానికి ఎలాంటి వరద నీరు రాకుండా రక్షణ ఉన్న ఏనేగుట్టను కొందరు వ్యక్తులు తవ్వి మట్టి రవాణా చేస్తూ నాలుగు రాళ్లు సంపాదించుకుంటున్నారు. మైనింగ్, రెవెన్యూ, గ్రామ పంచాయతీల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఏనేగుట్టను తవ్వుతూ ట్రాక్టర్ల ద్వారా మట్టిని రవాణా చేస్తున్నారు. గతంలో ఇదే గుట్టవద్ద మట్టిని రవాణా చేసేందుకు తవ్వకాలు ప్రారంభిస్తే గ్రామంలోని అంబేద్కర్ యూత్ సభ్యులు అడ్డుకోవడంతో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో రవాణా నిలిచిపోయింది. ఇటీవల రవాణాదారులు తమ ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వుతూ అక్రమ రవాణా చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే మట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామంలో మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులు మట్టిని తవ్వుతున్న ప్రదేశానికి వెళ్లి దానిని నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పల్లా పూజలు



మద్దూరులో మైసమ్మతల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు (ధూళిమిట్ట), మార్చి 24: మద్దూరు మండల కేంద్రంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బద్దిపడగ లలితాకృష్ణారెడ్డి దంపతులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, నందనబోయిన నర్సింహులు, గూళ్ల సత్యకళాఆనందం, మాజీ సర్పంచ్ వంగ భాస్కర్‌రెడ్డి, దోమ బాలమణిబాలకృష్ణ, జాటోత్ రేణుకాఖల్‌రామ్, నాయకులు నల్ల బాల్‌రెడ్డి, మంతెన బాల్‌రెడ్డి, నలుగొప్పుల రాములు, జంగిటి కమలాకర్, బడుగు సాయిలు, చల్లా మహేందర్‌రెడ్డి, పోతుగంటి కిషన్, డాకూరి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తవిటి యాదగిరి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

మద్దూరు: లద్నూర్‌లో మట్టలతో ఊరేగింపు నిర్వహిస్తున్న క్రైస్తవులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 24: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాల్లో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు, చిన్నారులు మట్టలు చేతపట్టుకొని యేసు పాటలతో పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు బైబిల్ సూక్తులు వినిపించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

నాచగిరి, వర్గల్ ఆలయాల్లో పూజలు



నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

వర్గల్, మార్చి 24: వర్గల్ మండలంలోని ప్రసిద్ధ ఆలయాలైన నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి, వర్గల్ విద్యాధరి సరస్వతీ అమ్మవారి క్షేత్రాల్లోని దైవతామూర్తులను దర్శించుకునేందుకు ఆదివారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయాల పాలక మండలి సభ్యులు భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

సిద్దిపేట టౌన్, మార్చి 24: సిద్దిపేట మార్కండేయ ఆలయ అభివృద్ధికి సకినాల మార్కండేయ ఆదివారం రూ.25 వేలు అందించారని పద్మశాలి సమాజం అధ్యక్షుడు కామని రాజేశం, జిల్లా ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్ తెలిపారు. పద్మశాలి కల్యాణ మండపాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దామన్నారు. దేవాలయ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ చరిత్ర పుస్తకం అందజేత



శ్రీరేణుకాఎల్లమ్మ చరిత్రపై రాసిన పుస్తకాన్ని అందజేస్తున్న బోయిని సునీల్

హుస్నాబాద్‌టౌన్, మార్చి 24: హుస్నాబాద్ శ్రీరేణుకాఎల్లమ్మ చరిత్రపై రాసిన పుస్తకాన్ని ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణగౌడ్‌కు పరిశోధకుడు బోయిని సునీల్ అందజేశారు. జ్ఞానపద విజ్ఞాన సేకరణలో భాగంగా గ్రామదేవతల విశిష్టత, పూజా విధానం, హుస్నాబాద్ శ్రీరేణుకా ఎల్లమ్మ జాతర, విశిష్టత, మొక్కులపై పొట్టిశ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థి బోయిని సునీల్ ఇటీవల పరిశోధనచేసి యూనివర్సిటీకి అందించారు. ఇందులో భాగంగా తెలుగు యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవంలో అప్పటి గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా ఎంఫిల్ పట్టా అందుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందు రవి, ఆలయ సిబ్బంది తాటికొండ పరమేశ్వర్, నీల కుమారస్వామి, హనుమంతు, రమేశ్, రాజు పాల్గొన్నారు.

100 శాతం పన్ను వసూళ్లే లక్ష్యం

- పన్ను వసూళ్ల కోసం నాలుగు బృందాలు ఏర్పాటు
- హుస్నాబాద్‌లో ఇప్పటికే 78శాతానికిపైగా వసూళ్లు...

హుస్నాబాద్‌టౌన్, మార్చి 24: అభివృద్ధి పరుగులు పెట్టాలంటే పన్ను చెల్లించాల్సిందే. పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునేందుకు ఆస్తిపన్ను కీలకంగా మారింది. ఇందుకోసం అధికారులు హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్ల పూర్తిస్థాయిలో చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈనెల 31వ తేదీలోపు 100 శాతం ఆస్తిపన్ను వసూలు చేసేందుకు అధికారులు దృష్టిసారించారు. ఇప్పటికే పట్టణంలో దాదాపు 78శాతానికి పైగా ఆస్తిపన్ను వసూలు చేసిన అధికారులు మిగతా 27శాతం వసూళ్లు చేపట్టాలని నిర్ణయించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పన్ను వసూళ్లపై ఎవరికీ మినహాయింపులు ఇవ్వకుండా ఖచ్చితంగా వసూళ్లు చేస్తున్నారు.

వందశాతం పన్ను వసూళ్లే లక్ష్యం...

హుస్నాబాద్ పట్టణంలో 6,672 ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ఉండగా 2022-23 సంవత్సరానికి రూ.1.11కోట్ల పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 84శాతానికి మాత్రమే వసూలు చేయగలిగారు. ఈ ఏడాది 2023-24 సంవత్సరానికి 7,173 ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు రూ.1.66.14కోట్ల రూపాయల పన్నులు వసూలే లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు 78శాతం పన్ను వసూళ్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆస్తి పన్ను పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు మైక్‌ల ద్వారా ప్రచారం చేయించడమే కాకుండా, ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వంద శాతం పన్ను వసూలు చేసే లక్ష్యం దిశగా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

వసూళ్ల కోసం ప్రత్యేక టీంల ఏర్పాటు...

మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లు చేపట్టేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ప్లైవేట్, ప్రభుత్వ ఆస్తులు, తాగునీటి కనెక్షన్లు, ట్రేడ్‌లైసెన్సులు, ఖాళీస్థలాలు, ప్రచార బోర్డులతో పాటు పలు రకాల పన్నుల వసూళ్లే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. ఇందుకు ఒక బృందానికి ఇన్‌చార్జితోపాటు ముగ్గురు సభ్యుల చొప్పున నాలుగు బృందాలను ఏర్పాటు చేసి వసూళ్లు చేస్తున్నారు.

ఆస్తిపన్ను చెల్లించిన వారికి రసీదులు అందజేస్తున్న వార్డుఅధికారులు, బిల్ కలెక్టర్లు

పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఆస్తిపన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి. పన్ను వసూళ్ల కోసం నాలుగు బృందాలు ఏర్పాటు చేశాం. మార్చి 31వతేదీలోపు పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చాం. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. – టి.మల్లికార్జున్‌గౌడ్ కమిషనర్ హుస్నాబాద్ మున్సిపల్

రెడ్ నోటీసుల జారీ...

సంవత్సరాల తరబడి పన్నులు చెల్లించని వారికి మున్సిపల్ అధికారులు రెడ్‌నోటీసులు ఇప్పటికే జారీచేశారు. కోర్టులు తదితర కారణాలు చూపుతున్న వారిని కలిసి పన్నులు చెల్లించాలని సూచిస్తూ రెడ్ నోటీసులు జారీచేస్తున్నారు. ఇప్పటికే పలువురికి నోటీసులు జారీచేసినట్లు అధికారులు వివరిస్తున్నారు.

బీఆర్ఎస్‌లోకి బోనగిరి ప్రభాకర్

బెజ్జంకి, మార్చి 24: మండల కేంద్రానికి చెందిన బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనగిరి ప్రభాకర్ ఆర్ఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టర్ మెంట్ ఎన్నికల్లో బోయినిపల్లి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ప్రభాకర్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరుతున్న బోనగిరి ప్రభాకర్

పేదింటి ఆడబిడ్డలకు చేయూత

సిద్దిపేట టౌన్, మార్చి 24: పేదింటి ఆడబిడ్డల వివాహాలకు సిద్దిపేట అలయన్స్ క్లబ్ చేయూతను అందించింది. సిద్దిపేటకు చెందిన అనాథ రజిత వివాహానికి సూర్యనారాయణ, కన్యాకుమారి దంపతుల సహకారం, మన్విత పెండ్లికి డాక్టర్ భాస్కర్ దంపతుల సహాయంతో పుస్తెమట్టెలు అందించారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మరాములు, బాలచంద్రం, శివకుమార్, రామచంద్రం, వెంటకలక్ష్మి, మశ్చేందర్ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

సిద్దిపేట నిరాశ్రయుల ఆశ్రమంలో డాక్టర్ అమీరిశెట్టి భాస్కర్ సహాయంతో ఆదివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మంకాల శ్రీనివాస్, కృష్ణమూర్తి, బాలరాజ్, శివకుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రజితకు పుస్తెమట్టెలు అందిస్తున్న అలయన్స్ క్లబ్ ప్రతినిధులు

అందె భాస్కర్‌ను అభినందించిన సీఎం

మిరుదొడ్డి, మార్చి 24: మిరుదొడ్డి మండలంలోని అందె గ్రామానికి చెందిన అంగడి (అందె) భాస్కర్‌కు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే డప్పు వాయిద్యంలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి అంగడి (అందె) భాస్కర్‌ను శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.

ఆరె క్షత్రియ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 24 : కొండపాక మండలంలోని దుద్దెడ ఆరె క్షత్రియ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందుగుల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బూర్గుల రాజేశ్, బూర్గుల రాజు, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ హరికిషన్, సహాయ కార్యదర్శిగా కుసుంబ సతీశ్, కోశాధికారిగా బూర్గుల కనకరావుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 24: కొండపాక మండలంలోని దుద్దెడలో ఆదివారం అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాకి రాజు, ప్రధాన కార్యదర్శిగా రోశిలి కిషన్, కోశాధికారిగా కొడయపల్లి ఎల్లం, ఉపాధ్యక్షులుగా చినిగారి రామకృష్ణ, కొమ్ము నర్సింహులు, సహాయ కార్యదర్శులుగా రోశిలి నాగరాజు, పల్లె అరుణ్, క్రీడల కార్యదర్శిగా పల్లె బాబు, కార్యనిర్వహణాధికారిగా పిల్లి శివరాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసీపీ

బెజ్జంకి, మార్చి 24: బెజ్జంకి పోలీస్‌స్టేషన్‌ను సిద్దిపేట ఏసీపీ మధు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, కేసుల నమోదు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్సై కృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఇసుక లారీ పట్టివేత: కేసు నమోదు

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 24: కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని తిమ్మారెడ్డిపల్లి వద్ద రాజీవ్ రహదారిపై కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, సిబ్బందితో కలిసి పట్టుకొని కేసు నమోదు చేశారు.

సిద్దిపేటలో మట్టి స్నానం చేసి యోగాసనాలు వేస్తున్న సభ్యులు

మట్టి స్నానం ఆరోగ్యకరం

సిద్దిపేట, మార్చి 24: మట్టి స్నానం ఆరోగ్యకరమని వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం వ్యాసమహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో సిద్దిపటలోని చంద్రమౌళి గార్డెన్‌లో మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిస్నానం చేయడం వల్ల శరీరంలోని అనేక రుగ్మతలు దూరమవుతాయన్నారు. యోగా శిక్షకుడు తోట సతీశ్ మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో మట్టి స్నానాన్ని ఆచరించే వాళ్లు తగ్గిపోయారన్నారు. కార్యక్రమంలో టీఎస్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రంరెడ్డి, యోగాసన జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, గౌరవాధ్యక్షుడు కొమురవెల్లి అంజయ్య, చీఫ్ పాటర్న్ చిప్ప ప్రభాకర్, చింత రాజేంద్ర ప్రసాద్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ చకిలం రవి, తోట విశ్వం, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సభ్యుడు శ్రీనాకర్ రెడ్డి, ఎస్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగారావు, జిల్లా అధ్యక్షుడు భూపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు రంగాచారి, వ్యాసమహర్షి యోగా సభ్యులు సురేశ్, రాజ్‌కుమార్, సాయితేజ, రాజమల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

మెదక్‌లో ఎగిరేది గులాబీ జెండానే

కరుణాకర్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 24: మెదక్ పార్లమెంట్‌లో ఎగిరేది గులాబీ జెండానే అని బీఆర్ఎస్ మర్కూక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ బలంగా ఉన్నదని, తప్పకుండా ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కడుతారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలే తిప్పికొట్టాలన్నారు. మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేసిందో అన్ని గమనిస్తున్నారని, ఇక పదేండ్ల బీజేపీ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదన్నారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరగా అమలుచేసి న్యాయం చేయాలన్నారు. పదేండ్లలో పుష్కలంగా ధాన్యరాశులు గ్రామాల్లో కనిపించేవని కానీ నేడు రైతులకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

విద్యారంగానికి తీరనిలోటు

చేర్యాల, మార్చి 24: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తీరనిలోటు చేస్తున్నాయని, విద్యకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేవని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి రవికుమార్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆముదాల రంజిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన 3వ డివిజన్ మహాసభలో ఆయన మాట్లాడారు. విద్యారంగానికి కేంద్రం 10, రాష్ట్రం 30 శాతం నిధులు కేటాయించాలని కానీ ఇందుకు విరుద్ధంగా పాలకులు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఫీజుల నియంత్రణకు చట్టాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. చేర్యాల పట్టణంలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం 13 మందితో డివిజన్ కమిటీని ఎన్నిక చేశారు. అత్తిలి హారిక, భరత్, తాడూరి విక్రం, పుర్మ రాకేశ్‌రెడ్డి, నాగపురి కిరణ్, మహేశ్, శివ, సంజీవ, హర్షవర్ధన్ ఎన్నికయ్యారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

హుస్నాబాద్‌లో ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో రామ్మూర్తి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 24: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి అన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఆదివారం హుస్నాబాద్‌లో 5కేరన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయని, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎస్సై మహేశ్, డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర, ఎన్నికల డీటీ రుక్మిణి, ఉపాధ్యాయులు, మెప్మా ఆర్పీలతో పాటు పలువురు చిన్నారులు పాల్గొన్నారు.

జడ్జిని సన్మానించిన ముదిరాజ్‌కులస్తులు

జడ్జి మురళిని సన్మానిస్తున్న ముదిరాజ్ కులస్తులు

గజ్వేల్, మార్చి 24: గజ్వేల్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మంద మురళి నాంపల్లి క్రిమినల్ కోర్టు పదో నెంబర్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గజ్వేల్ ముదిరాజ్ కులస్తులు ఆయన్ని హైదరాబాద్‌లో ఆదివారం కలిసి సన్మానించారు. చిన్నతనం నుంచి కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదిగిన మురళి మరింతగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుక శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, నాగులు, స్వామి, శేఖర్, నాగరాజు, శాతం స్వామి పాల్గొన్నారు.

గ్రామ బహిష్కరణ విధించలేదు



ఖాజీపూర్‌లో మాట్లాడుతున్న వీడీసీ సభ్యులు, గ్రామస్తులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 24: కొన్ని ఏండ్ల నుంచి నేటి వరకు ఖాజీపూర్ పెద్దచెరువులోని చేపలు, మామిడి పండ్లతో వచ్చే ఆదాయంతో రూ.25.8 కోట్ల ఆస్తులను గ్రామానికి సమకూర్చామని గ్రామ డెవలప్‌మెంట్ కమిటీ (వీడీసీ) సభ్యులు పర శురాములు, బాల్‌నర్సాగౌడ్, వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి నర్సింహులు, భిక్షపతి అన్నారు. ఖాజీపూర్ గ్రామస్తులు ముదిరాజ్ కులసభ్యులను బహిష్కరించారని ఈనెల 22న కలెక్టర్‌కు ముదిరాజ్‌లు ఫిర్యాదు చేశారు. ఆదివారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్‌లోని 18 కులాలకు చెందిన గ్రామస్తులు ముదిరాజ్ కులసభ్యులను గ్రామ బహిష్కరణ చేయలేదని ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 60 ఏండ్ల నుంచి నేటి వరకు గ్రామ పెద్దచెరువులో చేపలు పట్టి విక్రయించిన, 20 ఎకరాల్లో ఉన్న మామిడి తోటలోని పండ్లు అమ్మితే వచ్చిన రూ.25.8 కోట్లతో గ్రామంలో వీడీసీ కమిటీ ద్వారానే వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అందించే లబ్ధిని ముదిరాజ్ కులసభ్యులు పొందుతూ గ్రామస్తులతో సంతోషంగా ఉండాలన్నారు. ముదిరాజ్‌లను గ్రామం నుంచి బహిష్కరించలేదన్నారు. వీడీసీ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'క్యామ' గెలుపు ఖాయం

ఏర్పుల మహేశ్

కొమురవెల్లి, మార్చి 24 : భువనగిరి లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేశ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన క్యామ మల్లేశ్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భువనగిరి లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంతో ప్రతిపక్షాలకు భయం మొదలైందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది చేసిందన్నారు. రైతులకు రూ.2 లక్షల పంటరుణమాఫీతో పాటు రైతుబంధు సాయం ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ హామీలను అమలు చేసి ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడుగాలని హితవు పలికారు.

క్యామ మల్లేశ్ ఎంపికపై హర్షం

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 24: భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా క్యామ మల్లేశ్‌ను ఎంపిక చేయడంపై ధూళిమిట్ట కురుమ సంఘం నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య మాట్లాడుతూ కురుమ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేశ్‌ను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్‌తోనే కురుమలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కురుమ సంఘం మండల కార్యదర్శి రాగుల సంపత్, నాయకులు శవొల్ల కృష్ణ, బాలనర్సయ్య, శివొల్ల రాజు, తిరుపతి, దేవదాసు, గట్టయ్య పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట టౌన్, మార్చి 24: ఉగాది (2024) పురస్కారాల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నారాయణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాలు అందిస్తున్నామన్నారు. సమాజసేవ, పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగులు, సంగీతం, విద్య, వైద్యం, సాహిత్యం, క్రీడలు, వ్యవసాయం, ఉపాధి కల్పన, కరాటే, నాటకరంగం, సినీ రంగంలో ప్రతిభను గుర్తించి ఉగాది పురస్కారాలు అందిస్తామన్నారు. ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 9652347207 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మండల అధ్యక్షుడిగా కనక మల్లేశం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 24: అక్బర్‌పేట-భూంపల్లి మండల ధర్మా సమాజ్ పార్టీ అధ్యక్షుడిగా కేశపాక కనకమల్లేశాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, సహాయ కార్యదర్శిగా రాజేశ్ ఎన్నికయ్యారు.

నిరుద్యోగులపై ఆర్థిక